# సమస్యల పరిష్కారానికి కృషి

## జీడిమెట్ల 132వ డివిజన్ లో పర్యటించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి





**మన తొలివెలుగు, కుత్బుల్లాపూర్ ప్రతినిధి టీ. రమేష్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల 132వ డివిజన్ (కుత్బుల్లాపూర్ డివిజన్) పరిధి శ్రీరామ్ నగర్ (గాయత్రి నగర్)లో కాలనీ మరియు అపార్ట్మెంట్ వాసులు రోడ్లు, స్ట్రీట్ లైట్స్, స్పీడ్ బ్రేకర్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని తెలియజేయడంతో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి శ్రీరామ్ నగర్ కాలనీతో పాటు అనీష్ గెలాక్సీ అపార్ట్మెంట్, అంబియన్స్ అపార్ట్మెంట్, వాసవి నందనం అపార్ట్మెంట్, సంధ్యా వర్షిని అపార్ట్మెంట్స్, ఎంఎల్ఎన్ కాలనీ వాసులతో కలిసి అపార్ట్మెంట్స్ పరిసరాలలో పర్యటించారు. కాలనీ మరియు అపార్ట్మెంట్ వాసులు ఎదుర్కొంటున్న సమస్యల యొక్క వివరాలను అడిగి తెలుసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో (అనీష్ గాలక్సీ అపార్ట్మెంట్ వాసులు) పాపయ్య దొర, గంగేశ్వరరావు, నిఖిల్, కైలాసం, ఖాజా హుస్సేన్, రాజేష్, అనిల్, సాయికిరణ్, సూర్యా (సంధ్య వర్షిని పెర్ల్ అపార్ట్మెంట్ వాసులు) దామోదర సుభాష్, చంద్రబోస్, విద్యాసాగర్, ప్రవీణ్, నాగేశ్వరరావు( వాసవి నందనం అపార్ట్మెంట్ వాసులు )కృష్ణ పోకల, రామ కృష్ణ, సంతోష్, వినోద్ (అంబియన్స్ అపార్ట్మెంట్ వాసులు) కరుణాకర్, ఎర్రబల్లి, రాహుల్ కుటల, రమేష్ పాల్గొన్నారు.

# యూజీడీ సీసీ రోడ్ల పనులు వెంటనే పూర్తి చేయాలి

## భవానీనగర్ కాలనీ వాసుల డిమాండ్



**మన తొలివెలుగు, కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి.రమేష్ :** భవాని నగర్ కాలనీలో నెలల తరబడి నిలిచిపోయిన యూజీడీ, సీసీ రోడ్ల పనుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు మధ్యలో నిలిచిపోవడంతో కాలనీలో మురుగునీరు రోడ్లపైకి వస్తోంది. రోడ్లు దెబ్బతిని ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారి, నీటి నిల్వలు, దోమల వ్యాప్తి, దుర్వాసన, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయన్నారు. కాలనీవాసులు క్రమం తప్పకుండా ఇంటి పన్నులు, ఇతర మున్సిపల్ పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, ప్రాథమిక మౌలిక సదుపాయాలు అందకపోవడం విచారకరం. వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు ప్రతిరోజూ అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటి వరకు స్పష్టమైన చర్యలు కనిపించడం లేదు. పనులు ఎందుకు నిలిచిపోయాయో ప్రజలకు వివరించాలి. ఇప్పటికే మంజూరైన అభివృద్ధి పనులను ఎటువంటి రాజకీయ లేదా పరిపాలనా కారణాలతో ఆలస్యం చేయకుండా వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమం కంటే రాజకీయాలు ముఖ్యమనే పరిస్థితి ఉండకూడదని ప్రజలు చెల్లించే పన్నులతోనే ప్రభుత్వ వ్యవస్థ నడుస్తుంది. అందువల్ల ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడం ప్రభుత్వ మరియు సంబంధిత అధికారుల బాధ్యత అని అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి నిలిచిపోయిన యూజీడీ పనులను వెంటనే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. సీసీ రోడ్ల నిర్మాణాన్ని అత్యవసరంగా పూర్తి చేయాలి. పనుల ఆలస్యానికి గల కారణాలను ప్రజలకు వెల్లడించాలని పూర్తి చేసే గడువును అధికారికంగా ప్రకటించాలని లేనిపక్షంలో భవాని నగర్ కాలనీ ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుంది. మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పులి బలరాం, రవివర్మ తదితరులు డిమాండ్ చేశారు.

# సామాజికవేత్త కోల రవీందర్ ముదిరాజ్‌కు సూర్య చంద్ర అవార్డు




**మన తొలివెలుగు, కుత్బుల్లాపూర్ ప్రతినిధి టీ. రమేష్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని సూరారంకు చెందిన సామాజికవేత్త కోల రవీందర్ ముదిరాజ్ కు సూర్య చంద్ర అవార్డు - 2026 ప్రత్యేక అవార్డు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మోహన్ చంద్ర కార్యదర్శి అనిల్ కుమార్ చల్లా రాజశేఖర్ రెడ్డి, కృష్ణమాచార్యులు, జయంత్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు. అందులో భాగంగా వివిధ సామాజిక కార్యక్రమాలలో సూరారం కాలనీకి చెందిన ఆర్.ఆర్ రాజేందర్ పిల్లాయి తో పాటు సూరారం కాలనీకి చెందిన సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ఈ అవార్డు అందుకున్నారు. కరోనా సమయంలో ప్రజలను అప్రమత్తత చేస్తూ వారికి నిత్యావసర సరుకులు అందించడంలో ప్రముఖ పాత్ర వహించారు. ప్రతిరోజు ప్రజలను ఉత్తేజపరుస్తూ ప్రతి పాఠశాలకు వెళ్లి విద్యార్థులు ఈత నేర్చుకోవాలని, ఇంట్లో నీటిని కాపాడుకొనుటకై ఇంకుడు గుంతలు తీయించాలని, ప్రతి విద్యార్థి ఇంటి ముందర రెండు మొక్కలు నాటాలని ప్రతి పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు అవగాహన కల్పించారు. తాను ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలకు ఏదైనా సహాయపడుతూ రోడ్డులో ట్రాఫిక్ ఉన్నప్పుడు ప్రజలను దాటిస్తాడు రోడ్డు మీద ఏదైనా అరటి తొక్క వేసిన తొలగిస్తాడు. ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని చేతి సంచులు వాడాలని ప్లాస్టిక్ ఇస్తరాకులో భోజనం చేయకూడదని, తాను ఏ శుభకార్యానికి వెళ్ళిన వెంట స్టీల్ ప్లేటు తీసుకెళ్తాడని, పర్యావరణ మీద అలుపెరుగని ఉద్యమం చేస్తున్నాడని, అతను ఎప్పుడు ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి రవీందర్ ముదిరాజ్ అని పలువురు కొనియాడారు. అతని సేవా కార్యక్రమాలు గమనించిన ఈ యొక్క సంస్థ ఆర్గనైజేషన్ వారు కుక్కట్ పల్లిలోని భారత్ వికాస్ పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి అవార్డు ఇవ్వడం అందజేశారు.

**నా బాధ్యత మరింత పెరిగింది - రవీందర్ ముదిరాజ్**

నాకు బాధ్యత పెరిగింది. ఈ అవార్డు తీసుకోవడంతో ఇంకా రెట్టింపు ఉత్సవంతో ప్రజలకు సేవ చేస్తాను. ఈ కార్యక్రమంలో మా నాన్న ఈశ్వరయ్య (రిటైర్డ్ హెడ్మాస్టర్ 86 సంవత్సరాలు) పాల్గొనడం నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది.

# అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

## ఎంపీ ఈటెల రాజేందర్ కు వినతి పత్రం అందజేసిన కొలన్ శంకర్ రెడ్డి



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య :** ఎంపీ ఈటల రాజేందర్ ని షామీర్ పేటలోని వారి స్వగ్రహంలో బీజేపీ రాష్ట్ర కో- ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. దాతునగర్, ఆఫీసర్స్ కాలనీ, సుభాష్ సుభాష్ చంద్రబోస్ నగర్ లోని గుంతలుగా రోడ్డు, పార్క్ లో గణేష్ నవరాత్రుల నిర్వహణకు కోసం షెడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో బీజేపీ నేతలు సత్యప్రకాష్ సింగ్, గంగారాం సురేష్, ఎడ్ల మల్లేష్ , ఎం. జయకాంత, దినేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరూ సీఎంఆర్ఎఫ్ సద్వినియోగం చేసుకోవాలి

## మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ





**మన తొలివెలుగు, కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి.రమేష్ :** అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద లబ్ధిదారులకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా సూరారం డివిజన్ కు చెందిన పమిడిపాటి నాగలక్ష్మి కేరాఫ్ పీ. రామాచారి రూ.75,000/-(డెబ్బై ఐదు వేల రూపాయలు)కి మంజూరు కాగా సీఎంసీ దుండిగల్ సర్కిల్ పరిధి దుండిగల్ కి చెందిన కుంటి యాదయ్య తండ్రి కే. రామయ్యకు రూ.2,75,000/- (రెండు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు) మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎం.డీ.సిద్దిక్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఏఎల్ బషీరుద్దీన్, లక్ష్మణ్, నాగరాజు చారి, నర్సింగ్, ఖలీమ్, సంధ్యా రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్, కో-ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి




**మన తొలివెలుగు, కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి.రమేష్ :** ఉచిత వైద్య శిబిరాన్ని తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్, కో- ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి సందర్శించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 296 డివిజన్, గగిల్లాపూర్ 214 కాలనీ లో నిర్వహించిన 41వ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గగిల్లాపూర్ 214 కాలనీ వాసులు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి గణేష్ , షఫీ, శ్రీకర్ రెడ్డి, రౌఫ్, బాబు, జంగీర్, మజీద్ సదర్ , భరత్ రెడ్డి, మౌనిష్ యాదవ్, బికేఆర్ ఫౌండేషన్ సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను రద్దు చేయడం దురదృష్టకరం

## 400 పడకల ఆస్పత్రి, మెడికల్ కాలేజ్, మెట్రో రైలు ప్రాజెక్టులను పునరుద్ధరించి పనులను ప్రారంభించాలి



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య :** మాజీ ముఖ్యమంత్రి ఫార్మాసిటీ కోసం సేకరించిన భూముల్లో నేడు ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపడుతున్న ప్రభుత్వం, అదే సమయంలో కేసీఆర్ ప్రభుత్వం మహేశ్వరం నియోజకవర్గానికి మంజూరు చేసిన 400 పడకల ఆస్పత్రి, మెడికల్ కాలేజ్, మెట్రో రైలు ప్రాజెక్టులను రద్దు చేయడం దురదృష్టకరం అని ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి పట్ల నిజమైన చిత్తశుద్ధి, ప్రేమ ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే 400 పడకల ఆస్పత్రి, మెడికల్ కాలేజ్, మెట్రో రైలు ప్రాజెక్టులను పునరుద్ధరించి పనులను ప్రారంభించాలని ఆమె డిమాండ్ చేశారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రజల ఆరోగ్యం, విద్య, రవాణా సౌకర్యాల కోసం ఈ ప్రాజెక్టులు అత్యంత అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ప్రజావాణిలో గోషామహల్ సమస్యలపై వినతి పత్రం

## ఆక్రమణల తొలగింపు, నాలాల శుద్ధీకరణకు డిమాండ్




**మన తొలివెలుగు, తెలంగాణ బ్యూరో రిపోర్టర్ కనుగుల సాయికిషోర్** గోషామహల్ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజావాణి సందర్భంగా జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. గోషామహల్ నియోజకవర్గంలోని ఏడు డివిజన్ లలో కచ్చా మోరీల పూడికతీత పనులు చేపట్టాలని, నాలాల డీ-సిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని కోరారు. అలాగే జీహెచ్ఎంసీ సర్కిల్-30, 35 పరిధిలోని ఫుట్‌పాత్‌లపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి పాదచారులు సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎండోమెంట్స్, జీ.వి.ఎం. మరియు ప్రభుత్వ స్థలాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ సర్కిల్-35 డీఎంసీ ప్రజా సమస్యలపై మరింత బాధ్యతాయుతంగా స్పందించేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఫుట్‌పాత్‌ల ఆక్రమణలపై ఇప్పటివరకు సరైన చర్యలు చేపట్టలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అగాపుర జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తొలగించి క్రీడాకారులకు తాగునీరు సహా మౌలిక సదుపాయాలు కల్పించి క్రీడలను ప్రోత్సహించాలని కోరారు. ఈ అంశాలపై జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంతో పాటు జీహెచ్ఎంసీ సర్కిల్-30 డిప్యూటీ కమిషనర్ శ్రీమతి ఉమా ప్రకాష్‌ను కూడా కలిసి సమస్యలను వివరించారు. వినతిపత్రం అందుకున్న వెంటనే అధికారులు సంబంధిత విభాగాలతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభించడం పట్ల కాంగ్రెస్ నాయకులు సంతృప్తి వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ బద్దం సతీష్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు ఇఫ్తేఖర్, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ధనరాజ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ చేతనే కుమార్, గోషామహల్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఫారజానా, జై శంకర్ ఆనంద్, మసూద్ అహ్మద్, శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

